నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
సోమవారం | 05 ఆగస్టు 2024 | పేజీలు 8

ది నెల్లూరు ఆర్యవైశ్య బులియన్ మర్చంట్స్ అండ్ పాన్ బ్రోకర్స్ అసోసియేషన్

## సేవలు ప్రశంసనీయం

నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి



3 లో

02లో



## మల్లూరులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

# మొదలైన శ్రావణ శోభ

- ముస్తాబైన ఆలయాలు
- ఆలయాల్లో ఏర్పాట్లు చేసిన అధికారులు

నెల్లూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :

శ్రావణమాసం సోమవారం నుంచి ప్రారంభం కానుంది. సకల దేవతలకు ప్రీతికరమైన శ్రావణమాసం అన్ని మాసాలకంటే విశేషమైందిగా మహిళలు భావిస్తుంటారు. జిల్లాలోని అమ్మవారి ఆలయాల్లో అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. శ్రావణమాసం వచ్చిందంటే చాలు.. అమ్మవారి ఆలయాలు కిటకిటలాడుతాయి. భక్తులు నోములతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అదేవిధంగా భక్తులు తమ ఇళ్లల్లోనే అమ్మవారి ప్రతిమలు ఏర్పాటుచేసి నోములు చేస్తారు. శ్రావణమాసంలో అనేక పర్వదినాలు వస్తాయి. ప్రతి మంగళవారం, శుక్రవారం, శనివారం విశేషమని చెప్పవచ్చు. ప్రతి మంగళవారం మంగళ గౌరీ దేవి వ్రతం జరుపుకుంటారు. నూతన దంపుతులు ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. వ్రతం రోజు మహిళలు పూజా వేదికపై మంగళగౌరీని ప్రతిష్టించి పూజలు చేస్తారు. రెండవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం రోజున వ్రతాలు, నోములు, ప్రత్యే క పూజలు నిర్వహిస్తారు. నాగపంచమి, వరలక్ష్మీ వ్రతం, మంగళగౌరీ వ్రతం, రాఖీ పౌర్ణమి, శ్రీ కృష్ణాష్టమి వంటి ఎన్నో పవిత్ర పండుగలు జరుపుకుంటారు. శ్రీకృష్ణాష్టమి ఎంతో విశిష్టమైనదిగా భావిస్తారు. అమ్మవారికి ఇష్టమైన శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. భక్తులు ఆలయాలకు క్యూ కడతారు. జిల్లా వ్యాప్తంగా అన్ని అమ్మవారి దేవాలయాల్లో శ్రావణ మాస పూజా కార్యక్ర మాలు విశేషంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. నెల్లూరు జిల్లా కేంద్రం లో శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం, మూలస్థానేశ్వరస్వామి, ఇరుకలల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం, అష్టలక్ష్మి దేవస్థానం, మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానాల్లో పూజలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయాల్లో ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. నెల రోజుల పాటు ప్రత్యేక పూజలు, నోములతో ఆలయాల రద్దీగా మార తాయి. శ్రావణమాసం ప్రారంభం కానుండడంతో పువ్వులు ధరలు అమాంతం పెరిగాయి. మహిళలలు తమ ఇళ్లల్లో పూజలతోపాటు ఆలయాలకు పువ్వులు తీసుకుని వెళ్తుంటారు. డిమాండ్ దృష్ట్యా ధరలు పెరిగిపోయాయి. వీటితో పాటు టెంకాయల ధరలు కూడా భగ్గుమంటున్నాయి.




## ఉమ్మడి నెల్లూరు జిల్లా జెడ్పీటీసీల ఆత్మీయ సమావేశం



నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని చింతారెడ్డిపాలెంలో జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ నివాసంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా జెడ్పీటీసీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో మాజీ ఏడీసీసీబీ చైర్మన్ ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీలు పాల్గొన్నారు.

## పాఠశాల ముంగిట పేడ దిబ్బలు

### అవస్థల్లో విద్యార్థులు



అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :

మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని మోడల్ పాఠశాల కేజీబీవీ పాఠశాలల ముంగిట పేడ దిబ్బలతో దర్శనమిస్తుండడంతో విద్యార్థులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. మోడల్ పాఠశాల ప్రహరీ గోడ అనుకొని హాస్టల్ వద్ద కేజీబీవీ పాఠశాల ప్రహరీ గోడల చుట్టూ సమీపంలోని గ్రామస్తులు పేడ దిబ్బలు ఏర్పాటు చేసుకున్నారు. అయితే ప్రతినిత్యం పాఠశాలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అలాగే అక్కడే రెండు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉంటున్నారు. విద్యార్థులకు ఎక్కడ అనారోగ్య బారిన పడతారో.. అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున సంబంధిత అధికారులు స్పందించి పాఠశాల వద్ద ఉన్న పేడ దిబ్బలను తొలగించేలా చర్యలు చేపట్టాలని విద్యార్థుల ఆరోగ్యాలను కాపాడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## వృత్తి పట్ల అంకిత భావం కలిగిన వ్యక్తి కె.బిక్షాలు

### జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు



బూడిద నిండేదాకా..

# ఏపీ జెన్కో ఏం చేస్తుంది !

- నష్టపోయిన వ్యవసాయ, ఆక్వా రైతులకు పరిహారం ఇవ్వాలి
- పంట పొలాలు పరిశీలించిన మాజీ మంత్రి కాకాణి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రం బూడిద చెరువు నిండిపోయేదాకా ఏపీ జన్కో అధికారులు ఏం చేస్తున్నారని అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని రాష్ట్ర మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం ఆయన ఏపీ జెన్కో బూడిద చెరువు గండిని పరిశీలించారు. ముత్తుకూరు, తోటపల్లి గూడూరు మండలాల పార్టీ అధ్యక్షులు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి, ఉప్పల శంకరయ్య గౌడ్, స్థానిక సర్పంచ్ మునుకూరు జనార్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నెల్లూరు శివ ప్రసాద్,

-మిగతా 3లో

## ఎమ్మెల్యే కావ్యను ఆహ్వానించిన తటవర్తి రమేష్

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఇటీవల ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షునిగా ఎన్నికైన తట్టువర్తి రమేష్ ఆగస్టు 18వ తేదీన పట్టణంలోని బృందావనం కాలనీలో జరిగే మండల ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారనికి ముఖ్యఅతిథిగా కావలి నియోజకవర్గం ఎమ్మెల్యేను రమేష్ మర్యాదపూర్వకంగా ఆదివారం ఆహ్వానించారు.



# మల్లూరులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని మల్లూరు గ్రామ పంచాయతీ దళితవాడలో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరిగింది. దువ్వూరు గోపాలకృష్ణారెడ్డి జ్ఞాపకార్థంగా ఆయన కుమారులు దువ్వూరు విజయకుమార్ రెడ్డి, దువ్వూరు హరి ప్రసాద్ రెడ్డి, దువ్వూరు హేమంత్ రెడ్డిలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు దువ్వూరు సోదరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేశారు. మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన దువ్వూరు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ.. టీడీపీ ప్రభుత్వ పరిపాలనలో దళితులకు మంచి స్థానం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మల్లూరు గ్రామ పంచాయతీలో ఇలాంటి కార్యక్రమాలు జరగడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. గత ప్రభుత్వ పరిపాలనలో ఈ పంచాయతీల గిరిజనులు మోస పోయారని ఎమ్మెల్యే విమర్శించారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరు జయశ్రీకి ఘన సన్మానం



**నెల్లూరు వైద్యం, మేజర్‌న్యూస్ :** విడవలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా మంచిగా సేవలు అందించి పదవి విరమణ చేసిన ఏటూరు జయశ్రీని ఆదివారం ఘనంగా సన్మానించారు. నెల్లూరు నగరంలోని వనంతోపు సెంటర్ లో జయశ్రీకి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. జయశ్రీ ఆరోగ్య శాఖలో 40 సంవత్సరాలు పైబడి ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి సహచర ఉద్యోగుల మన్ననలు పొంది పదవీ విరమణ చేయడం సంతోషంగా ఉందని సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. ఏటూరి జయశ్రీని ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు, మహిళా అధ్యక్షురాలు ఆర్.ఇందిర తదితరులు ఆదివారం ఘనంగా సత్కరించారు. వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పలు క్యాడర్లో సేవలందించి వైద్య ఆరోగ్యశాఖలో మంచి అధికారిగా జయశ్రీ పేరు తెచ్చుకున్నారని, ఆమె సేవలు అభినందనీయమని హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు ప్రశంసించారు. జయశ్రీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో వచ్చేవిధంగా చూడాలని డాక్టర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ డాక్టర్ మున్వర్ సుల్తానా, ఏపీ హంస జిల్లా జాయింట్ సెక్రెటరీ ఉమామహేశ్వర్, బుచ్చి అసోసియేట్ ప్రెసిడెంట్ నారే రవిచంద్ర, వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ రవీంద్ర, నాయకులు సుధాకర్, లక్ష్మణ్, మహిళా ఉద్యోగ సంఘ నాయకులు శైలజ, వారజ, సుశీల, ఇందుకూరుపేట పబ్లిసిటీ సెక్రటరీ ధనలక్ష్మి సన్మాన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.

# పోలేరమ్మ పొంగళ్ల కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కొండబిట్రగుంట గ్రామంలో నిర్వహించిన కనక దుర్గమ్మ పొంగళ్ళ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. టీడీపీ సీనియర్ నాయకుడు రావి విజయ్‌కుమార్ ఆహ్వానం మేరకు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నియోజక వర్గ ప్రజలు రైతులపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, టీడీపీ నేతలు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, నాయుడు రాం ప్రసాద్, తోట వెంకటేశ్వర్లు, చింతం బాబుల్ రెడ్డి, స్థానిక నాయకులు, రమేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పాలకీర్తి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు రెడ్డి, బసి రెడ్డి, వాకా మహేష్ రెడ్డి, వాకా ప్రభాకర్ రెడ్డి, వాకా శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్ చలంశెట్టి పెంచలయ్య ఇంటి సమీపాన మురుగు కాల్వల వద్ద ప్లాస్టిక్ వ్యర్ధాలు ఇదిగో..

### సోమశిలలో..

# పారిశుధ్యం అధ్వానం

## సర్పంచ్ ఇంటి వద్ద దుర్భర పరిస్థితులు

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం సోమశిలలో పలు ప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. మురుగు కాలువలు వ్యర్థాలతో నిండి డ్రైనేజీ వ్యవస్థ దుర్భర పరిస్థితులతో కునారిల్లుతోంది. సాక్షాత్తు గ్రామ సర్పంచ్ చలంశెట్టి పెంచలయ్య ఇంటి సమీపాన మురుగు కాల్వల వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలు దట్టంగా పోగు చేయబడి ఉన్నాయి. ఈ పరిస్థితులతో గృహాల నుంచి డ్రైనేజీలోకి వెళ్లే మురుగు ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. కొద్దిపాటి వర్షానికి కాలువల్లోని మురుగునీరు పొంగి పొర్లి రహదారులపై వచ్చి చేరుతున్న పరిస్థితి. గ్రామంలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టడం లేదని గ్రామ స్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పనులు నిర్వహిస్తున్నట్లు పంచాయతీ గ్రాంట్స్ నుండి నిధులు మంజూరు చేసుకుంటున్న తీరుపై గ్రామంలో ఆగ్రహం వ్యక్తం అవుతోంది.

ఇకనైనా అధ్వాన పారిశుద్ధ్య పరిస్థితులను చక్కబెట్టే దిశగా చర్యలు కొనసాగాలని సర్వత్రా కోరుతున్నారు.

## జేసీఎస్ కన్వీనర్ చెవిరెడ్డిని పరామర్శించిన ఆదాల



**నెల్లూరు వైద్యం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డిగారు, మాజీ డిసీసీబీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తదితరులతో కలిసి ఆదివారం రూరల్ జెసిఎస్ కన్వీనర్ చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని పరామర్శించారు. ఇటీవల రూరల్ జేసీఎస్ కన్వీనర్ చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తండ్రి చెవిరెడ్డి దయాకర్‌రెడ్డి కాలం చేశారు. ఈ నేపథ్యంలో మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ సమీపంలో రూరల్ జేసీఎస్ కన్వీనర్ చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాసానికి చేరుకొని ఇటీవల కాలం చేసిన చెవిరెడ్డి దయాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూరల్ జేసీఎస్ కన్వీనర్ చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని పరామర్శించిన వారిలో జెడ్పీటీసీ సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, రైల్వేబోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర వైసీపీ బీసీ సెల్ సిహెచ్ హరిబాబు యాదవ్, ఎంఎస్ఎంఈ స్టేట్ మాజీ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు బట్టేపాటి నరేందర్ రెడ్డి, నాయకులు పాశం తిరుపతి, మహిళా నాయకురాలు కల్లూరు లక్ష్మీరెడ్డి ఉన్నారు.

## మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్‌ను పరామర్శించిన ఆదాల



**నెల్లూరు వైద్యం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజక వర్గంలోని 1వ డివిజన్‌కి చెందిన వైసీపీ, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ఒట్టూరు సుధాకర్ యాదవ్‌ను ఆదివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాజీ ఏయంసీ వైస్ చైర్మన్ ఒట్టూరు సుధాకర్ యాదవ్‌ని కొత్త కాలువ సెంటర్లో ఆయన నివాసంలో మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, నెల్లూ రు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి తదితరులు పరామర్శించి ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఒట్టూరు సుధాకర్ యాద వ్‌ను పరామర్శించిన వారిలో వైసీపీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పేర్నాటి కోటేశ్వర్‌రెడ్డి, బట్టేపాటి నరేందర్ రెడ్డి, సిహెచ్ హరిబాబు యాదవ్, పాశం శ్రీనివాస్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ తాటిపర్తి వెంకటేశ్వర్లు, పాశం తిరుపతి, కల్లూరు లక్ష్మీరెడ్డి, తాళ్లూరు ఆదిత్య తదితరులు ఉన్నారు.

## కాటంగారిశెట్టి మృతికి ఎమ్మెల్యే సంతాపం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం తాటిచెట్లపాలెం గ్రామానికి చెందిన కాటంగారి వెంకటేశ్వర్లు తండ్రి కాటంగారిశెట్టి మృతి చెందిన విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదివారం తాటిచెట్ల పాలెంలోని వారి నివాసానికి వెళ్లి శెట్టి భౌతిక ఖాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, మాజీ ఆప్కాబ్ చైర్మన్ కొండూరు పాల్‌శెట్టి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### ది నెల్లూరు ఆర్యవైశ్య బులియన్ మర్చంట్స్ అండ్ పాన్ బ్రోకర్స్

# అసోసియేషన్ సేవలు ప్రశంసనీయం

- 18 ఏళ్లుగా వృద్ధులకు పింఛన్ అందచేయడం గొప్ప విషయం
- నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి
- నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపిన వేమిరెడ్డి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని 'ది నెల్లూరు ఆర్యవైశ్య బులియన్ మర్చంట్స్ అండ్ పాన్ బ్రోకర్స్ అసోసియేషన్' కార్యాలయంలో వృద్ధులకి పింఛన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి విచ్చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన విజయభాస్కర్‌రెడ్డికి అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు పూల బొకేలు అందచేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు కొనగల్ల శోభన్ బాబు ఆధ్వర్యంలో వేమిరెడ్డి చేతుల మీదుగా 70 మంది వృద్ధులకి పింఛన్ నగదును అందచేశారు. అలాగే వృద్ధులకు అన్నదానం చేసి.. దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వేమిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ది నెల్లూరు ఆర్యవైశ్య బులియన్ మర్చంట్స్ అండ్ పాన్ బ్రోకర్స్ అసోసియేషన్ సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. గత 18 ఏళ్లుగా వృద్ధులకు పింఛన్ అందజేయడం గొప్ప విషయమని అభినందించారు. నూతనంగా ఏర్పడిన అధ్యక్షులు, కమిటీ సభ్యులకు ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్‌లో కూడా అసోసియేషన్ తరపున మరిన్ని మంచి సేవా కార్యక్రమాన్ని చేసి అందరికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధ్యక్షులు, కొనగళ్ళ శోభన్ బాబు, ప్రధాన కార్యదర్శి అరవేటి వెంకట ఫణింద్ర కుమార్, కోశాధికారి భోగనాథం సుబ్రహ్మణ్యం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బూడిద నిండేదాకా.. ఏపీ జెన్కో ఏం చేస్తుంది !

(మొదటి పేజీ తరువాయి)

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు నాయకులు మన్నెం పుట్టయ్య గౌడ్, పార్టీ నాయకులు శీపారెడ్డి రామ్మోహన్ రెడ్డి, యువ నాయకులు శీపారెడ్డి జానకిరామిరెడ్డి, రైతులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ విచ్చేసిన ఏపీ జెన్కో ఇంజనీర్లతో మాజీ మంత్రి కాకాణి మాట్లాడారు. బూడిద గట్టుపై పైమట్టం వరకు వచ్చేదాకా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకులకు, కాంట్రాక్టర్ల మధ్య ఒప్పందాలు ఆలస్యం అయినాయా అంటూ మాజీ మంత్రి విమర్శలు చేశారు. తదుపరి రైతులతో కలిసి ఆయన బూడిద జలాలు నిండివున్న పంట పొలాలను సమగ్రంగా పరిశీలించారు. బూడిద చెరువు తెగిపోవడం వల్ల రైతులు నష్టపోయిన విషయాన్ని ఆ పార్టీ రైతు నాయకులు పుట్టయ్య గౌడ్ తెలియజేశారు. అనంతరం మాజీ మంత్రి మీడియాతో మాట్లాడారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై ఆయన తీవ్రంగా విమర్శలు చేశారు. ఏపీ జెన్కో యాష్ పాండ్ పనులు టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జరిగిన విషయాన్ని మాజీ మంత్రి గుర్తు చేశారు. టిడిపి ప్రభుత్వంలో కాంట్రాక్టర్లు పనిచేయాలంటే అధికార పార్టీ నాయకులను కలవలసిన పరిస్థితి ఉందని మాజీ మంత్రి ఆరోపించారు. బూడిద చెరువు వల్ల నష్టపోయిన రైతాంగానికి తగిన నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సర్వే చేసి బాధిత రైతాంగాన్ని గుర్తించాలన్నారు. అదే విధంగా బూడిద రవాణా చేస్తున్న బల్లర్లపై ప్రభుత్వం వెంటనే విచారణ చేయాలని మాజీ మంత్రి కోరారు. బూడిద చెరువు చుట్టూ గ్రీన్ బెల్ట్ పెంచాలని ఆయన కోరారు. నేలటూరు పునరావాసం గృహాలు నిర్మాణ ప్రక్రియ ఆర్అండ్ఆర్ పాలసీ లేదని, దానికి పుణ్యం కట్టుకుంది గత టిడిపి ప్రభుత్వం అన్నారు. బూడిద చెరువు విషయంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు విమర్శలు మానుకొని రైతులకు న్యాయం చేసే విధంగా చూడాలని అన్నారు. రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేసి పోరాటం కొనసాగిస్తామని మాజీ మంత్రి తెలియజేశారు.

# వృత్తి పట్ల అంకిత భావం కలిగిన వ్యక్తి కె.బిక్షాలు

### డీఈఓ రామారావు




**నెల్లూరు విద్య, మేజర్‌న్యూస్ :** వృత్తి పట్ల అంకిత భావం కలిగిన వ్యక్తి రూరల్ మండల విద్యాశాఖ అధికారి కే.బిక్షాలు అని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. ఆదివారం నెల్లూరు నగరంలో రవీంద్ర ఠాగూర్ భవన్‌లో భిక్షాలు ఆత్మీయ సన్మాన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందర్నీ కలుపుగోలుగా కలుపుకొనిపోతూ వృత్తిలో సమస్యలను సుమయాసంగా అధిగమించిన వ్యక్తి బిక్షాలు అని ఆయన రిటైర్ అయిన కూడా ఆయన సేవలు అవసరమైతే వినియోగించుకుంటామన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అర్బన్ విద్యాశాఖ అధికారి తిరుపాలు మాట్లాడుతూ.. అందరికీ ఆదర్శవంతమైన వ్యక్తి బిక్షాలు అని, కుటుంబాన్ని వృత్తిని రెండు కళ్ళుగా భావించి అంకితభావంతో సేవలందించారని కొనియాడారు. మండల విద్యాశాఖ అధికారి హమీద్ మాట్లాడుతూ.. అందర్నీ ప్రేమ అభ్యర్థుల పలకరిస్తూ వత్తి పట్ల అంకిత భావ స్ఫూర్తి నింపిన వ్యక్తి అని కొనియాడారు.

ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిచ్చి బాబు మాట్లాడుతూ.. యూనియన్లకు అతీతంగా ఉపాధ్యాయులందరినీ కలుపుకుపోయిన వ్యక్తి అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ స్కూల్ హెడ్మాస్టర్లు విజయ ప్రకాష్, హెచ్ఎం మహిళా అసోసియేషన్ అధ్యక్షులు పద్మజ, రాధారాణి, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పలు సంఘాలు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు బిక్షాలను పూలమాలలతో ఆత్మీయ సన్మాన నిర్వహించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత రిటైర్డ్ విద్యాశాఖ అధికారి బిక్షాలు మాట్లాడుతూ.. కుటుంబాన్ని ఎంత శ్రద్ధగా, బాధ్యతగా చూస్తామో పాఠశాలను, విద్యార్థులను అంతే బాధ్యతతో, శ్రద్ధగా గమనించాలని, అదే మనం వృత్తికి ఇచ్చే గౌరవమని తెలిపారు.

# 8న జాబ్ మేళా

**నెల్లూరు విద్య, మేజర్‌న్యూస్ :** ఈనెల 8వ తేదీన జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా అధికారి వినయ్ కుమార్ ప్రకటనలో తెలిపారు. 8వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు జిల్లా ఉపాధి కార్యాలయంలో కెడిట్ యాక్సిస్ గ్రామీణ బ్యాంకు, శ్రీరామ్ ఫైనాన్స్ ప్రతినిధులు నిర్వహిస్తున్నారని. ఏదైనా డిగ్రీ చదివి 18-30 ఏళ్లలోపు వయసు ఉన్న వారు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చునని, దీనికి అర్హులని, ఆసక్తి కలిగి తగిన విద్యార్హతతో కలిగిన వారు సర్టిఫికెట్లతో ఈ జాబ్ మేళాకు హాజరుకావాలని ఆయన తెలిపారు.

### పొదలకూరు నుండి బెంగుళూరుకు

# ఏసీ స్లీపర్ బస్సులు ప్రారంభం

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు నుండి బెంగుళూరుకు ప్రతి రోజూ ఏసీ స్లీపర్ బస్సు సర్వీసులను ప్రారంభిస్తున్నట్లు కామాక్షి ట్రావెల్స్ వారు తెలిపారు. ఆదివారం నుంచి పొదలకూరు నుండి బెంగుళూరుకు తొలిసారిగా ఏసీ స్లీపర్ సర్వీసులను తమ సంస్థవారు మాత్రమే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ రాత్రి 8 గంటలకు పొదలకూరు నుండి బెంగుళూరుకు ఒక సర్వీసు.. అదే సమయంలో బెంగుళూరు నుండి పొదలకూరుకు మరో సర్వీస్ నడుపుతున్నట్లు తెలిపారు. పొదలకూరు, రాపూరు, వెంకటగిరి, తిరుపతి మీదుగా బెంగుళూరు రూట్ మ్యాప్ ఉంటుందని తెలిపారు. కావున పొదలకూరు, రాపూరు, వెంకటగిరి, చేజర్ల, కలువాయి, సైదాపురం మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆన్‌లైన్‌లో రెడ్ బస్ యాప్ ద్వారా సీట్లు రిజర్వేషన్ చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 9440638725, 9550326668 నంబర్లో సంప్రదించాలని కోరారు.

## బూడిద చెరువు బాధిత రైతాంగాన్ని ఆదుకుంటాం

### భరోసా కల్పించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రం బూడిద చెరువు తెగిపోయిన కారణంగా నష్టపోయిన రైతాంగానికి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి తప్పనిసరిగా సహకారం, సాయం అందిస్తామని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి భరోసా కల్పించారు. ఆదివారం ఆయన గండిపడిన బూడిద చెరువు గట్టును సందర్శించారు. ఎమ్మెల్యేతో పాటు ఏపీ జెన్కో ఇంజనీర్ల బృందం, స్థానిక రైతులు నాయకులు వెళ్లారు. ప్రమాదం ఏవిధంగా జరిగిందనే విషయంపై ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడారు. తదుపరి మీడియాతో ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వంలో నాణ్యతలేని పనులు చేయడం వల్ల ఈ పరిస్థితి వచ్చిందని ఆయన విమర్శించారు. బూడిద చెరువు చుట్టూ ఏపీ జెన్కో హద్దుల్లో కాంక్రీట్ వాల్ నిర్మిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులకు న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్భాటం చేశారు.. ఆప్రాన్ ఊసే మరిచారు

### పునర్నిర్మాణ పనులు జరిగేనా ?



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అభివృద్ధి, పునర్నిర్మాణ పనులకు ఆర్భాట సూరత్వమే తప్ప కార్యాచరణ నత్తనడకే అన్నట్లు ఉంటున్నాయి. సోమశిల ప్రాజెక్టు వద్ద గల ఆప్రాన్ ప్రాంతంలో దెబ్బతిని ఉన్న ప్రాంతాన్ని గత నెలలో ముగ్గురు రాష్ట్ర మంత్రులు సందర్శించి, పరిశీలనలు చేసిన విషయం విదితమే. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి, మరో మంత్రి పొంగూరు నారాయణ అభ్యర్థనతో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జులై 14న జలాశయాన్ని సందర్శించారు. దెబ్బతిన్న ప్రాంతాన్ని పరిశీలించి త్వరితగతిన పనులు ప్రారంభించాలని సదరు గుత్తేదారుకు ఆదేశాలిచ్చి ఉన్నారు. రాబోవు 60 రోజుల్లో పనులు పూర్తయ్యేలా కార్యాచరణ ఉండాలని సాక్షాత్తు ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రాజెక్టు అధికారులకు సూచించారు. ఇదంతా జరిగి నేటికీ 20 రోజులు అయినా ఆ దిశగా ఎలాంటి పనులు చేపట్టనేలేదు. వారం రోజుల్లోనే పనులు చేపడతామని, బిల్లులు సకాలంలో మంజూరయ్యేలా చూడాలని కాంట్రాక్టర్ మంత్రికి విన్నవించారు. గత ప్రభుత్వం ఇరిగేషన్ పట్ల పూర్తి నిర్లక్ష్యాన్ని కనపరిచిందని, ఆ పరిస్థితులు తమ ప్రభుత్వంలో ఉండబోదని మంత్రి నిమ్మల భరోసా నిచ్చారు. అక్టోబర్‌లో జలాశయానికి వరద సీజన్ ప్రారంభం అయ్యేలోగా వీలైనంత వేగంగా పనులు మంత్రి హుకుం జారీ చేశారు. అయితే నేటికీ పనుల ఊసే మరిచారా.. అన్నట్లు ఉంటున్న స్థితిపై రైతుల్లో సర్వత్రా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సీజన్‌కంటే ముందుగా జలాశయానికి అనుకూల పరిస్థితులు నీటి చేరిక వస్తూ ఉండటం గమనార్హం. ఈ నేపథ్యంలో ఈసారి మరల వరదలు భారీగా వస్తే అసంపూర్తి పనుల జరిగిన నేపథ్యంలో మొదటికే మోసం వచ్చేలా పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం పనుల నిర్వహణకు ఎలాంటి అడ్డంకులు లేకపోవడం అనుకుల పరిస్థితులుగా చెప్పవచ్చు. మంత్రి ఆదిశగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# అమ్మ పేరుతో ఓ మొక్క కార్యక్రమం



**కావలి, మేజర్‌న్యూస్ :** 31వేల మొక్కలు నాటాలన్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సంకల్పంకు మద్దత్తుగా నిలుస్తాం అని పూర్వ విద్యార్థులు తెలిపారు. త్వరలో 50 సంవత్స రాలకు చేరనున్న తమ మైత్రి ప్రస్థానానికి గుర్తు గా కావలి పట్టణంలో వందలాది మొక్కలు నాటి వాటి సంరక్షణ చేయడం ప్రారంభించామని విశ్వోదయ మైత్రి బృంద సభ్యులు తెలిపారు. ఆది వారం కావలి పట్టణం శివార్లలోని మద్దూరు పాడు గ్రామంలో విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాల 1981 సంవత్సరం బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం వేడుకలు, 'అమ్మ పేరుతో ఓ మొక్క' కార్యక్రమం నిర్వహించి, మొక్కలు నాటారు. ఈ సందర్బంగా బృంద సభ్యుడు, కావలి రెడ్ క్రాస్ చైర్మన్ రవిప్రకాష్ మాట్లాడు తూ.. తాము 1976 నుండి తమ స్నేహం కొన సాగిస్తున్నామని అన్నారు. తమ బృందసభ్యుడు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పల్లెబోయిన మురళీకృష్ణ సూచన మేరకు గత కొన్ని వారా లుగా, ప్రతీ ఆదివారం తాము చదివిన విశ్వో దయ ప్రాంగణంలో మొక్కలు నాటి వాటి సంర క్షణ చేపడుతున్నామని అన్నారు. నెల్లూరు మున్సి పాలిటీ కార్పొరేషన్లో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న మురళీకృష్ణ పెన్నా నదీతీరంలో తమ విద్యార్థుల చేత వందలాది మొక్కలు నాటిం చారని, అతని స్ఫూర్తితో, అమ్మ పేరుతో ఓ మొక్క నాటమన్న దేశప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టామని వివరిం చారు. ఇకపై తమ మిత్రబృందంలోని సభ్యుల పుట్టినరోజు, పెండ్లిరోజు సందర్భాలలో కూడా మొక్కలు నాటుతామని అన్నారు. జవహర్ భారతి కళాశాలలో తమ సహచర మిత్రుడు, విద్యార్థి నాయకుడు, ప్రస్తుత కావలి శాసనసభ్యులు దగు మాటి వెంకట కృష్ణారెడ్డి కావలి పట్టణంలో 31 వేల చెట్లు పెంచాలన్న సంకల్పంకు మద్దత్తుగా నిలుస్తామని పేర్కొన్నారు. ఈ బృందసభ్యుడు, కల్పాకం బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ చీఫ్ ఇంజనీర్ రామమూర్తి మాట్లాడుతూ.. వేప, కానుగ, రావి, గంగిరెణిలాంటి స్వదేశీ మొక్కలు, ఇతర పండ్ల మొక్కలు లాంటివి ఆక్సీజన్ పంచడంతోపాటు, పక్షులు ఆవాసాలు ఏర్పరుచు కోడానికి అనుకూలంగా ఉండే వాటినే పెంచా లని, విషాన్ని వెదజల్లే విదేశీ మొక్కలు నిషేదిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దూబగుంట రవికుమార్, పెరమన సాయిబాబా, రోసిరెడ్డి, సత్యప్రసాద్, మణికుమార్, ద్రోణదుల వెంకటరావు, సత్యనారాయణ, బాబురావు, నల్లూరు రవికుమార్, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# కొలగానిసత్రంను ప్రక్షాళనచేస్తాం : మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణ నడిబొడ్డున ఉన్న కొలగానిరామయ్య ధర్మసత్రం ప్రాంతాన్ని ప్రక్షాళన చేస్తామని స్తానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామ నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.. వందలసంవత్సరాల క్రితం బాటసారులకోసం, పూజాది కార్యక్రమాల కోసం దాత కొలగాని రామయ్య స్థలాన్ని దానం చేసి ఒక సత్రం కూడా నిర్మించారని, అన్ని వివరాలు సేకరించామన్నారు. అయితే ఆ స్థలాలను పలువురు ఆక్రమించుకొని పక్కా భవనాలు నిర్మించుకున్నారని, అన్నివివరాలు సర్వే ద్వారా సేకరించామని ఆయన వివరించారు. ఈసత్రం తమ శాఖపరిదిలో ఉందని, నూతన కమిటీని ఏర్పాటుచేయనున్నామని, మాజీ ఉప మండలాధ్యక్షుడు నలిశెట్టి శ్రీనయ్య నాయకత్వం వహిస్తారని ఆనం వెల్లడించారు. అక్కడ పేదలు కూడా కొందరు నివాసాలుంటున్నారని, వారికి పునరావాసం కోసం ప్రత్యామ్నాయం చూపుతా మని, ఇతరులు నిర్మించిన అక్రమంగా పక్కా భవ నాలు తొలగిస్తామని మంత్రి ప్రకటించారు. పలు వురు దుకాణాలు ఏర్పాటు చేసి ఉన్నారని, అలాం టివారికి తామే గదులు నిర్మించి ఇస్తామని రామ నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈసత్రం ఎందుకు నిర్మించారో, కేటాయించారో అదే లక్ష్యసాధనకు చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. దాంతో కొలగాని వంశస్థులు కరతాళధ్వనులు చేసి మంత్రి రామనారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్తానిక మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, ఆర్డీవో పి.మధులత, ప్రజారోగ్య విభాగంగా ఎస్ఈ, బీసీ జిల్లా సంక్షేమాధికారి వెంకటయ్య, మున్సిపల్ కమీషనర్ షేక్ ఫజులుల్లా, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, మండలాధ్యక్షుడు కేతా వేణు గోపాల్ రెడ్డి, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, నియోజకవర్గ తెలుగుదేశం నాయకుడు తాళ్ళూరు గిరినాయుడు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్, బిజెపి నాయకులు కుడుముల సుధాకర్‌రెడ్డి, కరటం పాటి సుధాకర్, కంది మల్లికార్జునరెడ్డి, మున్సి పల్ ఏయిలు జూపల్లి ప్రసాద్, ఎం.వరలక్ష్మి, కౌన్సిలర్లు షేక్ గౌస్‌బాషా, మాదాల శ్రీనివాసులు నాయుడు, కొప్పోలు రమాదేవి, సూరా భాస్కర రెడ్డి, గంధళ్ళవేణు, మండల తెలుగుదేశం అధ్య క్ష, ప్రధానకార్యదర్శిలు సుంకరపెంచల చౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, జిల్లా తెలుగురైతు కార్య దర్శి మద్దినేని నారాయణ, తెలుగుమహిళ జిల్లా అధికారప్రతినిధి కె.రమణమ్మ, తెలుగుదేశం నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, కిలారి సుబ్రహ్మణ్యంనాయుడు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, చిట్ట మూరు వెంకురెడ్డి, తోటసుబ్బారావు, దాసరి మధుసూధనరావు, నలిశెట్టి శ్రీనయ్య, పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, వివిద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బూడిద చెరువుతో ప్రజల ఆరోగ్యం, రైతులకు తీవ్ర నష్టం : సీపీఎం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** బూడిద చెరువు వల్ల ప్రజల ఆరో గ్యానికి, రైతాంగానికి తీవ్ర నష్టం కలుగుతుందని సిపిఎం పార్టీ నాయకులు ఆరోపించారు. ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రం బూడిద చెరువు తగిన ప్రదేశాన్ని ఆదివారం ఆ పార్టీ నాయకులు పరిశీలించారు. సందర్భంగా జిల్లా కార్యదర్శి రమేష్ తో పాటు స్థానిక పార్టీ కార్యదర్శి అంకయ్య, శ్రీనివాసులు, నక్క రాధయ్య, పార్టీ కార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ ఉత్సవాలపై సమావేశం



**నెల్లూరు (కల్చరల్), మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం కార్పొరేషన్ పరిధిలోని వివిధసెంటర్లలో నిర్వహించే వినాయకచవితి ఉత్సవాలను సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ఘనంగా ఐదు రోజులపాటు నిర్వహించుకొని 11వ తేదీన తాత్కాలికంగా ప్రతిష్టించిన గణనాధుల సాముహిక నిమజ్జ నోత్సవం నెల్లూరు నగరంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు విక్రమ సింహ పురి గణేష్ ఉత్సవ సమితి పేర్కొంది. ఆదివారం స్థానిక ట్రంకు రోడ్డు శివాజీ సెంటర్ టీవీఎస్ కళ్యాణ సదన్ నందు ఏర్పాటుచేసిన విస్తృత స్థాయి వినాయక చవితిఉత్సవనిర్వాహకులతో అధ్యక్షులు పిట్టి సత్య నాగే శ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీర్మానాలు చేశారు. ఈ సంద ర్భంగా గత సంవత్సరం విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి నిర్వ హించిన విధంగానే మున్సిపల్, పోలీసు, విద్యుత్ శాఖ అధికారుల సమ న్వయంతో సింగిల్ విండో పద్ధతిన అనుమతులను తమ కార్యాలయం నుంచి అందిస్తామన్నారు. నెల్లూరు నగరంలో ప్రతిష్టించిన తాత్కాలిక గణేష్ విగ్రహాల నిమజ్జన ఘాట్ల మరమ్మత్తులను, గణేష్ ఘాట్ నెల్లూరు చెరువులో గుర్రపు డెక్క తొలగింపు కార్యక్రమాన్ని వేగవంతం చేసి నెల్లూరు నగరాన్ని వినాయక చవితి నాటికి శోభాయమానంగా అలంకరిం చేందుకు జిల్లా మంత్రివర్యులు పొంగూరు నారాయణ, ఆనం రామనారా యణ రెడ్డి ప్రజా ప్రతినిధులు అందరితో కలిసి పూర్తిస్థాయి కార్యా చరణ ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నెల్లూరు కార్పొరేషన్ పరిధి లోని నలుమూలల నుంచి పెద్ద ఎత్తున పలు కూడళ్లలో నిర్వహించే వినా యక చవితి ఉత్సవ నిర్వాహకులు విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమి తి కారణ నిర్వహణ అధ్యక్షులు వేలూరు మహేష్, ప్రధాన కార్యదర్శి పి.సురేంద్రరెడ్డి, కొండపల్లి శ్రీకాంత్, మహేష్, యారబోలు రాజేష్, మండ్ల ఈశ్వరయ్య, ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, కెవి సుబ్రహ్మణ్యం, బిఎస్ రంగరాజన్, పేటేటి భాస్కర్, చెవుల యుగంధర్, కే.ప్రసాద్ జగన్ మోహన్‌రావు, హర్షవర్ధన్, కాకు మురళిరెడ్డి పలువురులు పాల్గొన్నారు.

### ప్రజల వద్దకే పాలను లాగా

# కంప్లైంట్ దగ్గరికి వెళ్లి సమస్యను పరిష్కరించిన టూ టౌన్ సీఐ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక వెంగళరావు నగర్‌లో నివాసం ఉంటున్న రెండు కుటుంబాల మధ్య ఇల్లు కట్టుకొనుట విషయంలో గోడ సమస్యపై విశ్వదయ ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న వ్యక్తి స్థానిక ఎల్ఐసిలో పనిచేస్తున్న వ్యక్తిపై తను గృహం నిర్మించుకుంటుండగా దౌర్జన్యానికి పాల్పడ్డారు. దౌర్జన్యానికి గురైన వ్యక్తి స్థానిక రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా స్థానిక సీఐ కె. శ్రీనివాసరావు ఫిర్యాదు అందుకొని నేరుగా సమస్య ఎక్కడైతే గృహాల మధ్య జరుగుతుందో ఆ ప్రదేశానికి వెళ్లి అక్కడ ఇరువురిని పిలిచి సర్ది చెప్పి ఆ సమస్యను పరిష్కరించడం జరిగింది. అనంతరం ఇరువురి సమస్య ను పరిష్కరించిన అనంతరం ప్రజల వద్దకే తలపిస్తుందని అక్కడ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో శానం హరి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరును ఆదర్శంగా, అందంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



- ప్రాధమికంగా 12.5కోట్ల నిధులు
- బీసీ గురుకుల పాఠశాల మంజూరు
- ప్రజలకు ప్రతిరోజూత్రాగునీరు : మంత్రి 'ఆనం'



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలపడం, ఆత్మకూరు మున్సిపాలిటీని అందంగా, ఆదర్శంగా తీర్చిదిద్ది గతవైభవం తేవడమే ప్రధాన లక్ష్యమని, అందుకుగాను ఇప్పటికే 12.5కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించామని స్తానిక శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రామనారాయణరెడ్డి ఆత్మకూరులోని వివిద నిర్మాణాల్లోఉన్న భవనాలు, నూతన గురుకుల విద్యాలయ ఏర్పాటుకు ప్రతిపాదిత భవనాలను పరిశీలించిన అనంతరం స్తానిక మున్సిపల్ కార్యాలయ సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడారు. గతంలో తాను ఇక్కడ ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా ఉన్న సమయంలో మంజూరు చేయించిన పలు భవనాలు నిర్మాణాలు పూర్తికాలేదని, ఆత్మకూరు మున్సిపాలిటీకి బృహత్తర త్రాగునీటి పథకంకు దాదాపు 100కోట్ల రూపాయలు మంజూరు చేయించగా ప్రతిరోజూ ప్రజలకు త్రాగునీరిచ్చే పరిస్థితి లేకుండా, ఆత్మకూరు అభివృద్ధికి నోచుకొనకుండా, కనీససమస్యలు పరిష్కారం కాకుండా, భవనాలు నిర్మాణాలు పూర్తికాకుండా, తాను సాధించిన కూరగాయలమార్కెట్, చేపట మార్కెట్, షాపింగ్ కాంప్లెక్స్ తదితరాలు సక్రమంగా వినియోగంలో లేకుండా 12 ఏళ్ళు గడిచిపోవడం బాధాకరమన్నారు. అందుకే తాను ఈదపా ఎమ్మెల్యేగా విజయం సాధించి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రెండునెలలులోపే అన్నింటిపై ప్రత్యేక దృష్టి సారించానని ఆనం పేర్కొన్నారు. గతంలో ఆత్మకూరును మున్సిపాలిటీగా చేసింది, భవనాలు మంజూరు చేయించింది తానేనని, ప్రప్రథమంగా ఇక్కడే తాను మంత్రిగా సమీక్షాసమావేశం నిర్వహించడం మంచి అనుభూతిగా, ఆనందంగా ఉందని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. మున్సిపాలిటీలో అందరికి రెండురోజుల కొకదపానే త్రాగునీరు అందుతుండడంతో ప్రత్యేకంగా పరిశీలించి అధికారులతో చర్చించి, సర్వే చేయించి ప్రతిరోజూ అందరికీ త్రాగునీరు అందేలా బృహత్తర త్రాగునీటి పథకాన్ని మరింతగా విస్తరింపజేసేలా 9.4కోట్ల రూపాయలు నిధులు కేంద్రపథకం ద్వారా మంజూరు చేయించానని, ఒకనెలలో టెండర్ల ప్రక్రియపూర్తిచేసి మరో 3నెలల్లో పనులు పూర్తిచేయించి అందరికీ సమృద్ధిగా ప్రతిరోజూ త్రాగునీరందేలా చూస్తానని ఆనం వెల్లడించారు. పనులు నిలిచిపోయిన తహశిల్దారు కార్యాలయం భవనం, ఆర్‌అండ్‌బి అతిధి గృహం భవనాలను సత్వరమే పూర్తిచేయించేలా కలెక్టర్‌తో చర్చించి నిధులు మంజూరు చేయించానని మంత్రి వెల్లడించారు. గతంలో తాను మార్కెట్లు, వివిద విద్యాలయాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు మంజూరు చేయించగా మున్సిపాలకులు నిర్లక్ష్యంగా సద్వినియోగం కాలేదన్నారు. తరచూ మున్సిపాలకులు వాటిని పరిశీలించాలని, పర్యవేక్షించాలని ఆయన సూచించారు. తాను ప్రత్యేకంగా మున్సిపాలిటీపై దృష్టి సారించానని, ప్రత్యేక కళ సంతరింపజేస్తానని, అంచెలంచెలుగా ప్రాధాన్యతా క్రమంలో అన్నీ వసతులు సమకూరుస్తానని, మున్సిపాలిటీలో డ్రైనేజి పూడికలుతీయడం, మురుగునీటిని శుద్ధి చేయడానికి దాదాపు 6కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించానని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మనజిల్లాకు చెందిన మున్సిపల్ శాఖామంత్రి పొంగూరు నారాయణల సహకారంతోనే నిధులు మంజూరు చేయించానని, ఇంకా మంజూరు చేయిస్తానని, డిసెంబరులో ముఖ్యమంత్రిని ఆత్మకూరుకు రప్పించి అభివృద్ధిపనులను ప్రారంభించడంతోపాటు మరిన్ని నిధుల మంజూరుకు యత్నిస్తానని, ఆత్మకూరు మున్సిపాలిటీ, నియోజకవర్గ అభివృద్ధికి అవకాశం ఉన్నమేరకు తాస్కారం లేకుండా అధికంగా నిధులు సాధిస్తానని, నెల్లూరు-ముంబాయి జాతీయరహదారిపై నెల్లూరుపాళెంనుండి ఆత్మకూరుపట్టణం వరకు రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకుంటామని, బైపాస్‌రోడ్డును విస్తరించి డివైడర్లు, వాకింగ్‌ట్రాక్‌లు, సెంట్రల్‌లైటింగ్ ఏర్పాటు చేయిస్తానని రామనారాయణరెడ్డి అందరి కరతాళధ్వనులమద్య ప్రకటించారు. ఆత్మకూరుకు నూతనంగా ఒక బిసిబాలికల గురుకుల పాఠశాలను మంజూరు చేయించానని, జాప్యం జరిగితే తరలివెళుతుందన్న కారణంగా ఈ విద్యాసంవత్సరమే ప్రారంభిస్తామని, అందుకు తాత్కాలిక భవనాలను పరిశీలించి నిర్ధారించామని, 160మంది బిసి బాలికలకు విద్యావకాశం లభిస్తుందని, బాలికావిద్యను ప్రోత్సహించాలని గతంలోనే తాను ఆత్మకూరులో ఎస్‌సి బాలికల గురుకుల పాఠశాల ప్రారంభింపజేశానని, తాజాగా బిసిబాలికల గురుకుల పాఠశాల మంజూరుచేయించానని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణ సుందరీకరణకు ప్రత్యేకప్రాధాన్తనిస్తూ ఈరెండు నెలల వ్యవధిలేనే అనేక సర్వేలు చేయించి ప్రతిపాదనలు సిద్ధం చేయించానని, నిధులు మంజూరు చేయించనున్నానని ఆనం పేర్కొన్నారు. స్తానిక ఆర్టీసీ బస్టాండునుండి సోమశిలరోడ్డు సెంటర్ వరకు ఆగిన రోడ్డు విస్తరణ చట్టబద్ధంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని కూడా ఆనం పేర్కొన్నారు.గతంలో తాను సాధించిన అభివృద్ధేతప్ప పదేళ్ళలో ఎలాంటి పురోగతి లేదని ఆయన పేర్కొంటూ ఆత్మకూరుకు గత వైభవం తీసుకొస్తానని వెల్లడించారు. సోమశిల ప్రాజెక్టు ప్రాధాన్యత, అక్కడి పనుల దృష్ట్యా ఇటీవల రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు, పురపాలకశాఖామంత్రి పొంగూరు నారాయణలను తీసుకొచ్చి చూపానని, తగు హామీలు పొందామని, పనులు కూడా ప్రారంభమయ్యాయని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసంక్షేమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు సమిష్టిగా సహకాయమందించాలని ఆనం కోరారు. ఈకార్యక్రమంలో స్తానిక మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, ఆర్డీవో పి.మధులత, ప్రజారోగ్యవిబాగంగా ఎస్‌ఈ, బిసిజిల్లాసంక్షేమాధికారి వెంకటయ్య, ఏబిసిడబ్ల్యువో శ్రీదేవి,మున్సిపల్ కమీషనర్ షేక్ ఫజులుల్లా, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, నియోజకవర్గ తెలుగుదేశం నాయకుడు తాళ్ళూరు గిరినాయుడు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్, బిజెపి నాయకులు కుడుముల సుధాకర్‌రెడ్డి, కరటంపాటి సుధాకర్, కంది మల్లికార్జునరెడ్డి, మున్సిపల్ ఏయిలు జూపల్లి ప్రసాద్, ఎం.వరలక్ష్మి, కౌన్సిలర్లు షేక్ గౌస్‌బాషా, మాదాల శ్రీనివాసులునాయుడు, కొప్పోలు రమాదేవి, సూరా భాస్కరరెడ్డి, గంధళ్ళవేణు, మండల తెలుగుదేశం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుంకరపెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, జిల్లా తెలుగురైతు కార్యదర్శి మద్దినేని నారాయణ, తెలుగు మహిళ జిల్లా అధికారప్రతినిధి కె.రమణమ్మ, తెలుగుదేశం నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, కిలారి సుబ్రహ్మణ్యం నాయుడు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, దాసరి మధుసూధనరావు, చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, చిట్టమూరు వెంకురెడ్డి, తోటసుబ్బారావు, నలిశెట్టి శ్రీనయ్య, పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, వివిద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్‌ప్లాంటు, పలు భవనాలను పరిశీలించిన మంత్రి 'ఆనం'



వాటర్‌ప్లాంటును పరిశీలిస్తున్న మంత్రి ఆనం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని బృహత్తర తాగునీటి పథకం వాటర్‌ప్లాంటును, పలు భవనాలను ఆదివారం రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పరిశీలించారు. సోమశిల ప్రాజెక్టునుండి ఆత్మకూరులోని వాటర్‌ప్లాంటుకు తాగునీరు రప్పించి ఇక్కడ శుద్ధిచేసి ప్రజలకు అందిస్తుంటారు. ఈవాటర్ ప్లాంటును మంత్రి ఆనం పరిశీలించారు, నీటిశుద్ది, సరఫరా విధానాలను ఆయన అధికారులద్వారా తెలుసుకొని సమీక్షించారు. ప్రతిరోజూ ప్రజలకు త్రాగునీరందించేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ఆర్‌అండ్‌బి అతిధిగృహం పనులను ఆయన పరిశీలించి వేగవంతంచేసి పూర్తిచేయాలని ఆదేశించారు. నిర్మిణంలో ఉన్న మండల తహశిల్దారు కార్యాలయభవనాలను ఆయన పరిశీలించి మిగతా పనులకు నిధులు మంజూరుచేయించానని, త్వరగా పనులు పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు. బిసిగురుకుల పాఠశాల ప్రారంభానికి తాత్కాలికంగా ప్రతిపాదించిన భవనాలను కూడా ఆయన పరిశీలించారు. ఈకార్యక్రమంలో స్తానిక మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, ఆర్డీవో పి.మధులత, ప్రజారోగ్యవిబాగంగా ఎస్‌యి, బీసీ జిల్లా సంక్షేమాధికారి వెంకటయ్య, మున్సిపల్ కమీషనర్ షేక్ ఫజులుల్లా, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, నియోజకవర్గ తెలుగుదేశం నాయకుడు తాళ్ళూరు గిరినాయుడు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్, బిజెపి నాయకులు కుడుముల సుధాకర్‌రెడ్డి, కరటంపాటి సుధాకర్, కంది మల్లికార్జునరెడ్డి, మున్సిపల్ ఏయిలు జూపల్లి ప్రసాద్, ఎం.వరలక్ష్మి, కౌన్సిలర్లు షేక్ గౌస్‌బాషా, మాదాల శ్రీనివాసులునాయుడు, కొప్పోలు రమాదేవి, సూరా భాస్కరరెడ్డి, గంధళ్ళవేణు, మండల తెలుగుదేశం అధ్యక్ష, ప్రధానకార్యదర్శిలు సుంకరపెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, జిల్లా తెలుగురైతు కార్యదర్శి మద్దినేని నారాయణ, తెలుగుమహిళ జిల్లా అధికారప్రతినిధి కె.రమణమ్మ, తెలుగుదేశం నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, కిలారి సుబ్రహ్మణ్యంనాయుడు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, దాసరి మధుసూధనరావు, చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, చిట్టమూరు వెంకురెడ్డి, తోటసుబ్బారావు, నలిశెట్టి శ్రీనయ్య, పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, వివిద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



భవనాలను పరిశీలిస్తున్న మంత్రి, తదితర నాయకులు

# పదిదపాలు ఏకగ్రీవం.. మూడుదపాల నామమాత్రపు పోటీ

- ఒకే కుటుంబం పాలన
- మాజీ ఎమ్మెల్యే 'కంచర్ల' గ్రామం నారంపేట

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కంచర్ల శ్రీహరినాయుడు స్వగ్రామమైన ఆత్మకూరు మండలం నారంపేట పంచాయతీగా ఏర్పడిననాటి నేటివరకు గ్రామస్థుల ప్రజాదరణతో ఒకే కుటుంబపాలన సాగుతోంది. పంచాయతీ ఏర్పడిననాటి నుండి 13దపాలుకుగాను మూడుదపాలు మాత్రమే నామమాత్రపు పోటీ కాగా మిగతా 10దపాలు ఏకగ్రీవం, ఒకే కుటుంబంకు చెందిన వారు విజయం సాధించి పాలనసాగించారు. రిజర్వేషన్ ఉన్న సమయంలో మాత్రం తమ కంచర్ల అనుచరులే సర్పంచ్‌లు కాగా వారే పాలనసాగించారు. కంచర్ల శ్రీహరినాయుడు భూస్థితిమంతుడుగా కాగా ఆయన శాసనసభ్యుడుగా ఉన్న హయాంలో సీలింగ్‌భూములు ప్రభుత్వ స్వాధీనం చేయాలనడంతో వెంటనే శ్రీహరినాయుడు ఉదాత్తమైన స్వభావంతో కొండంత మనసు చేసుకొని తమ 170ఎకరాల భూమిని పేద ఎస్సీలకు పంపిణీ చేసి పేరుప్రఖ్యాతులు గడించారు. శ్రీహరినాయుడు గతంలో 3దపాలు గ్రామసర్పంచ్‌గా, ఐదేళ్ళ ఎమ్మెల్యేగా, నాలుగేళ్ళు ఆత్మకూరు వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మెన్‌గా వ్యవహరించారు. నారంపేట గ్రామపంచాయతీ ఏర్పడ్డాక 1959, 1964, 1970లో ఏకగ్రీవంగా కంచర్ల శ్రీహరినాయుడు సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. 1972లో ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందడంతో సర్పంచ్ పదవికి రాజీనామా చేయగా కంచర్ల చినపాపానాయుడు సర్పంచ్‌గా వ్యవహరించారు. 1981లో రిజర్వుకాగా గంధం రామయ్య ఏకగ్రీవంగా సర్పంచ్‌గా కంచర్ల ఆధ్వర్యంలో ఎన్నికయ్యారు. 1988లో శ్రీహరినాయుడు కుమారుడు కంచర్ల రమణప్రసాద్ ఏకగ్రీవంగా సర్పంచ్ అయ్యారు. ఆయనకు బ్యాంక్ ఉద్యోగం రావడంతో 1989లో ఉప ఎన్నికరాగా కంచర్ల ఆధ్వర్యంలో జనరల్ స్థానమైనా ఎస్‌సి జ్యోతిశ్రీరాములును ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికచేయించారు. 1995లో ఎస్సీ రిజర్వుకాగా నీలంచెంచమ్మను ఏకగ్రీవంగా ఎన్నికచేయించారు. 2001లో శ్రీహరినాయుడు కుటుంబసభ్యులైన డాక్టర్ సి. హెచ్.సుబ్బారావును, 2006లో ఆయన డాక్టర్ సతీమణి చలిచీమల వెంకటసుబ్బమ్మను ఏకగ్రీవంగా సర్పంచ్‌లుగా ఎన్నికచేయించారు. అప్పటివరకు ఆదర్శగ్రామంగా ఉన్న నారంపేట పంచాయతీలో 2013లో ఎం.సుబ్బయ్య అనే వ్యక్తి నామినేషన్ వేసి ఏకగ్రీవానికి అడ్డుకట్ట వేయగా ఆయనకు ఎన్నికల్లో కేవలం 13ఓట్లు మాత్రమే లభించగా శ్రీహరినాయుడు కోడలు కంచర్ల మాధవి అఖండమెజారిటీతో విజయం సాధించి ఐదేళ్ళపాటు సర్పంచ్‌గా వ్యవహరించారు. కాగా ఈదపా కూడా మాధవి నామినేషన్ వేయగా గ్రామానికి చెందిన వేణు అనే వ్యక్తి కూడా నామినేషన్ వేసి ఏకగ్రీవం కాకుండా చేశారు. అయితే ఈదపా కూడా పోటీ నామమాత్రంగానే జరిగి శ్రీహరినాయుడు కోడలు కంచర్ల మాధవి ఘనవిజయం సాధించారు. అనాదిగా గ్రామాన్ని అన్నివిదాలా అభివృద్ధిపరిచి, అందరి సంక్షేమానికి విశేషంగా కృషి చేసిన కుటుంబంలోని మాధవి గత పంచాయతీ ఎన్నికల్లో పోటీచేసి వైకాపా మద్ధతుదారుగా సునాయాసంగా విజయం సాధించారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల శ్రీహరినాయుడు సారధ్యంలో ఆయన మనుమడు, యువవైద్య పట్టభద్రుడు డాక్టర్ కంచర్ల హర్షిత్ తమ తల్లి విజయానికి ముమ్మర ప్రచారం సాగించారు. ఘనవిజయం సాధించిన మాధవి శ్రీహరినాయుడు సూచనలతో గ్రామాభివృద్ధికి విశేషంగా కృషిచేస్తున్నారు. ప్రస్థుతం శ్రీహరినాయుడు, ఆయన కుటుంబం తెలుగుదేశంలో కొనసాగుతున్నారు.


మాజీ ఎమ్మెల్యే కంచర్ల శ్రీహరినాయుడు


పోటీలో ఉన్న మాజీ సర్పంచ్ మాధవి

# కౌన్సిలర్ 'సూరా'చొరవతో పేదలకు సరుకుల పంపిణీ పునరుద్ధరణ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని 20వవార్డు పరిధిలో ఎరుకలసాని నగర్‌లో రేషన్‌సరుకుల పంపిణీని కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి చొరవతే ఆదివారం పునరుద్ధరించారు. గత రెండునెలలుగా ఈ ప్రాంతంలో వాహనం రేకుండా సరుకులు పంపిణీ చేయడం లేదు. ప్రజల అభ్యర్ధన మేరకు ఈప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మున్సిపల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి ఈవిషయాన్ని రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామ నారా యణరెడ్డి దృష్టి తీసుకెళ్ళారు. వెంటనే సరుకులు పంపిణీకి చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. దాంతో ఆదివారం హుటాహుటిన అక్కడ వాహనాన్ని పంపి సరుకులను పంపిణీ చేశారు. అక్కడి ప్రజలు మంత్రి రామనారాయణరెడ్డికి, కౌన్సిలర్ భాస్కరరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకుడు నాగులూరు చిన్నబ్బయ్య, ప్రజలు పాల్గొన్నారు.


సరుకులు పంపిణీ చేయిస్తున్న కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి

# వీపీఆర్‌తో ఏపీ ఎన్జీవో సంఘ నేతల భేటీ



**నెల్లూరు (కలెక్టరేట్), మేజర్‌న్యూస్ :** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు పార్లమెంట్ పరిధిలోని పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ సభ్యులు (సిఓపియు) వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఏపీఎన్‌జీఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు ఆద్వర్యములో మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు నందిమండలం ఆంజనేయ వర్మ,ఆర్గనైజింగ్ కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి కడెం రాజేంద్ర ప్రసాద్, నెల్లూరు నగర అధ్యక్షులు చిలకా రామకృష్ణా రెడ్డి, కోశాధికారి సురేష్, ఉపాధ్యక్షులు ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

# వయనాడ్ వరద బాధితులకు విరాళాలు సేకరణ




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కేరళ రాష్ట్రంలోని వయనాడ్ వరద బాధితుల్ని ఆదుకునేందుకు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆదివారం సాయంత్రం విరాళాల సేకరించింది. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా ప్రజలు ఈ రూపేన 10000 రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గడ్డ అంకయ్య సిపిఎం నాయకులు నక్క రాధయ్య, కే.నాగరాజు, నక్క శ్యాంప్రసాద్, గోడ భాస్కర్, దుంపల ఏడుకొండలు, సిహెచ్ రవి, చీకరి ఆదిశేషయ్య, బద్వేల్ వెంకటేశ్వర్లు పెద్దపూడి వెంకయ్య, ఎస్‌కే సలాం బ్రహ్మ దేవి మోహన్ రావు, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, పోలయ్య, వెంకయ్య, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంపుకు అపూర్వ స్పందన




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూరు గ్రామంలో బిగ్ టీవీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెగా మెడికల్ క్యాంపుకు అపూర్వ స్పందన వచ్చింది. ఉదయం నుండే ప్రజలు క్యాంపు వద్దకు తరలి వచ్చారు. సౌత్ మోపూరు గ్రామ ప్రజలే కాకుండా చుట్టు ప్రక్కల నుండి ప్రజలు భారీగా తరలి వచ్చారు. కిమ్స్, లియో డెంటల్, విజేత కంటి వ్యాధి నిపుణుల సహాకారంతో క్యాంపు ఏర్పాటు చేశారు. సుమారు 500 మందికి వైద్యం అందించినట్లు వైద్యులు తెలిపారు. మీడియా సంస్ధలు కేవలం వార్తలకే పరిమితం కాకుండా ప్రజలకు కూడ సేవ చేయాలని పలువురు కోరారు. గతంలో మునుపెన్నడూ ఏ మీడియా సంస్ధ చేయలేని విధంగా బిగ్ టీవీ ప్రజారోగ్యంపై దృష్టిపెట్టడంతో ప్రజల్లో ఓ నమ్మకాన్ని సంపాదించుకొందని గ్రామస్థులు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

### చాముండేశ్వరి అమ్మవారి

# పల్లకి సేవ కార్యక్రమం

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ గ్రామంలో శ్రీ చాముండేశ్వరి అమ్మవారి జన్మదినోత్సవం సందర్భంగా గ్రామంలోని దేవాంగ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, పల్లెక సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన దేవాంగ యూత్‌కి గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.



# నెల్లూరు క్లబ్ ఎన్నికలకు 18 నామినేషన్‌లు

- ముగిసిన స్క్రూటీని కార్యక్రమం
- అన్ని నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు ఎన్నికల అధికారి ఆమోద ముద్ర
- నేడు ఉపసంహారణ ప్రక్రియ




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న నెల్లూరు క్లబ్ ఎన్నికలకు సంబంధించి పాలకవర్గ ఎన్నికల ప్రక్రియ వాడివేడిగా ప్రారంభమైంది. నెల్లూరు క్లబ్ సంబంధించి మొత్తం 18 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లను ఎన్నికల అధికారి వసంత కృష్ణ ప్రసాద్ పరిశీలించి అన్ని సక్రమంగా ఉన్నట్లు ఆమోదముద్ర వేశారు. ఈసారి నెల్లూరు క్లబ్ పాలకవర్గ అధ్యక్ష స్థానానికి కొండేటి శివారెడ్డి, ఇసనాక సునీల్ రెడ్డి పోటీపడుతున్నారు. ఉపాధ్యక్ష స్థానానికి వీరపల్లి అశోక్, ఇంకో ప్యానల్ నుంచి దువ్వూరు వెంకటేష్ రెడ్డి, కార్యదర్శి స్థానానికి పొన్నవోలు సుధాకర్ రెడ్డి, విట్టపు లలితా రాం, కోశాధికారి స్థానానికి ఆదూరు పూర్ణచందర్, పొక్కిరెడ్డి శ్రీధర్ రెడ్డి పోటీ పడుతున్నారు. ఇక ఏడు ఈసీ స్థానాలకు సంబంధించి మొత్తం పదిమంది నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం నెల్లూరు క్లబ్ కు సంబంధించి 1960 ఓట్ల వరకు ఉన్నాయి. ఎంపీలు, ఎమ్మెల్యేలు బడా పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు, డాక్టర్లు, ఉద్యోగులు ఈ క్లబ్‌లో సభ్యులుగా ఉన్నారు. ప్రధానంగా ఆర్థికంగా అత్యంత సంపన్నమైన రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించి ఎక్కువ ఓట్లు ఉన్నాయి. నెల్లూరు క్లబ్ ఎన్నికలు సాధారణ ఎన్నికలను తలపించేలా జరగనుంది. సోమవారం నామినేషన్ల ఉపసంహారణ కార్యక్రమం జరగనుంది. అయితే ప్రధాన రాజకీయ పక్షాలు ఎవరికి మద్దతు పలుకుతాయో వేచి చూడాలి.

# పట్టణంలోని అరుంధతీవాడలో కార్డెన్ సెర్చ్

## నిషేదిత వస్తువుల స్వాధీనం



**గూడూరు, మేజర్‌న్యూస్ :** గూడూరు పట్టణంలోని అరుంధతివాడలో పోలీసులు డిఎస్‌పి సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఆదివారం ఉదయం (వేకువజామున) డీఎస్పీ ఆధ్వర్యంలో పట్టణం లోని అరుంధతీయవాడ, బనిగిసాహెబ్ పేట ప్రాంతాలలో సీఐలు, ఎస్ఐలతోపాటు 60మంది పోలీసు సిబ్బందితో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఇళ్లలో తనిఖీలు చేపట్టారు. ద్విచక్ర వాహనాలను తనిఖీ చేసి సరైన ధృవీకరణ పత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఎం సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏ నేరాలకు ఎటువంటి శిక్షలు పడతాయని తెలుసుకుంటే నేరాలజోలికి వెళ్లరన్నారు. ఈ ప్రాంతంలో అనుమానం ఉన్న ఇళ్లన్నీ గాలించామన్నారు. ముఖ్యంగా గంజాయి అక్రమంగా విక్రయించినా, నిషేదిత వస్తువులు రవాణా చేసినా కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. దీనిని దృష్టిలో ఉంచుకుని నేరాలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనాలను నడిపినా, ట్రిపుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడిపినా, మద్యం సేవించి వాహనాలు నడిపినా కేసులు నమోదు చేయాలని పోలీసులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ పాపారావు, రెండవ పట్టణ సీఐ రవి కిరణ్, రూరల్ సీఐ వేణుగోపాల్ రెడ్డి, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# డివైడర్లను తొలగించి వ్యాపారస్తులను ఆదుకోండి



**నాయుడుపేట, మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని పాత బస్టాండ్ నుంచి దర్గా వరకు ఉన్న డివైడర్ల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని నాయుడుపేట పట్టణంలోని వ్యాపారస్తులు తమ గోడు వెళ్ళబోసు కుంటున్నారు. డివైడర్ల స్థానంలో వాహనముల పార్కింగ్ ఏర్పాటు చేస్తే ట్రాఫిక్కు ఇబ్బంది లేకుండా వ్యాపారస్తులకు కూడా అనుకూలంగా ఉంటుందని వారు ఆశిస్తున్నారు. ఈ సందర్భంగా కొంతమంది వ్యాపారస్తులు నాయుడుపేట పట్టణంలోని సీనియర్ తెలుగుదేశం నాయకుడు మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనం భేటీ విజయభాస్కర్ రెడ్డిని కలిసి తమ గోడు వెళ్ళబోసుకున్నారు. తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పెద్ద దర్గా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఉన్న వ్యాపారస్తులు సెంట్రల్ పార్కింగ్ లేక. డివైడర్ ఇబ్బందికరంగా ఉన్నదని. గత ఐదు సంవత్సరాల నుంచి అనేక మార్లు విన్నవించుకోవడం జరిగిందని వారు తెలిపారు. గత ప్రభుత్వం చేయలేనిది ఇప్పుడున్న ప్రభుత్వం అభివృద్ధి చేయటలో ముందడుగు వేస్తున్నదని గట్టి నమ్మకంతో వ్యాపారస్తులు ఈరోజు ఉదయం శిరసనం భేటీ విజయభాస్కర్ రెడ్డి గారిని కలిసి శాలువాలతో పూలమాలతో సత్కరించి అనంతరం సమస్యను చెప్పడం జరిగింది. ఈ సమస్యను విన్న వెంటనే. మున్సిపల్ అధికారులతో మాట్లాడి సత్వర పరిష్కార మార్గాన్ని చూపుతానని. ఒక నెల సమయం ఇస్తే మీ సమస్యను పరిష్కరిస్తానని వ్యాపారస్తులకు చెప్పడం జరిగింది. వ్యాపారస్తుల్లో మనోధైర్యాన్ని నింపిన విజయభాస్కర్ రెడ్డికి నాయుడుపేట వ్యాపారస్తు రుణపడి ఉంటామని వ్యాపారస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోట్లపూడి శ్రీనివాసులు. మోతుకూరు గిరిబాబు, ఎస్కే రషీద్, స్వామి, మెట్టు, బాషా, చావాలి శ్రీనివాసులు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టీజీ వెంకటేష్‌ను కలిసిన గూడూరు కిషోర్ కుమార్



**నాయుడుపేట, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు, మాజీ మంత్రి టీజీ వెంకటేష్, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చిన్న రామసుబ్బయ్యలను తిరుపతి రూరల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా నియమితులైన గూడూరు కిషోర్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం చిత్తూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ప్రమాణ స్వీకారోత్సవానికి విచ్చేసిన టీజీ వెంకటేష్, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చిన్న రామసుబ్బయ్యలను తిరుపతి రూరల్ జిల్లా నూతన అధ్యక్షులు గూడూరు కిషోర్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్, చిన్న రామసుబ్బయ్య లకు కిషోర్ కుమార్ శాలవాలు కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుపతి రూరల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా తనను నియమించిన రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు టీజీ వెంకటేష్, అధ్యక్షులు చిన్న రామసుబ్బయ్య,ఆర్యవైశ్య సంఘం నాయకులకు కిషోర్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్యవైశ్య సంఘం నాయకులందరూ సహకారంతో తిరుపతి రూరల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని కిషోర్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి, పలు మండలాల ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# తాళమ్మ దేవస్థానంలో పూజలు



**గూడూరు, మేజర్‌న్యూస్ :** గూడూరు గ్రామ దేవత తాళమ్మ దేవస్థానంలో ప్రత్యే పూలు నిర్వహించారు. ఆదివారం ఉదయం భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం బాధ్యులు చిట్టెం శ్రీనివాసులుగౌడ్, మరికొందరు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా దర్శన ఏర్పాట్లు చేయడంతోపాటు తీర్ధ ప్రసాదాలు అందించారు. ఈ సందర్శంగా దేవస్థానం వద్ద మౌలిక వసతుల కల్పనకక భక్తులు విరివిగా విరాళాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

# బూడిద చెరువుతో ప్రజల ఆరోగ్యం, రైతులకు తీవ్ర నష్టం : సీపీఎం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** బూడిద చెరువు వల్ల ప్రజల ఆరో గ్యానికి, రైతాంగానికి తీవ్ర నష్టం కలుగుతుందని సిపిఎం పార్టీ నాయకులు ఆరోపించారు. ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రం బూడిద చెరువు తగిన ప్రదేశాన్ని ఆదివారం ఆ పార్టీ నాయకులు పరిశీలించారు. సందర్భంగా జిల్లా కార్యదర్శి రమేష్ తో పాటు స్థానిక పార్టీ కార్యదర్శి అంకయ్య, శ్రీనివాసులు, నక్క రాధయ్య, పార్టీ కార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించిన మండపం ఆవిష్కరణ

- ఎమ్మెల్యే సోమిరెడ్డికి మల్లూరు కుమ్మరమిట్టలో ఘన స్వాగతం
- దళితవాడలో తిరునాళ్ల మాతమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సోమిరెడ్డి



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** మాతమ్మ తల్లిని దర్శించుకోవడంతో పాటు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ మండపాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే సోమిరెడ్డి వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే మల్లూరులో రోడ్డు నిర్మాణంతో పాటు అనేక అభివృద్ధి పనులు జరిగాయని ఎమ్మెల్యే తెలిపారు. శ్మశానం అభివృద్ధి, విద్యుత్ హైటెన్షన్ లైన్లను పక్కకు మార్చడం, ట్రాన్స్ ఫార్మర్‌ను మరో చోటుకు తరలించడంపై ప్రత్యేక దృష్టి పెడతామని ఎమ్మెల్యే చంద్రమోహన్ రెడ్డి చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పోలీసు పహారా పెట్టి డ్రైనేజీ కాలువలను అస్తవ్యస్తంగా నిర్మించడం దురదృష్టకరమన్నారు. డ్రైనేజీ కాలువలను సరిగా నిర్మించమని కోరిన వారిపై పోలీసులను ప్రయోగించడం గత ప్రభుత్వ అరాచకాలకు పరాకాష్ట అని ఎమ్మెల్యే చంద్రమోహన్ రెడ్డి చెప్పారు. ఒక్క మల్లూరులోనే కాదు సర్వేపల్లి నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొందని, ఇళ్లలో నీరు బయటకు పోకపోగా, కాలువల్లో నీరు ఇళ్లలోకి చేరుతోందని ఎమ్మెల్యే సోమిరెడ్డి పేర్కొన్నారు. అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలియజేశారు. మల్లూరులో 10 గిరిజనుల ఇళ్లను ఖాళీ చేయించి ఆ స్థలాలను వైసీపీ నాయకులు తమ పొలాల్లో కలిపేసుకోవడం దుర్మార్గమైన చర్యాని ఎమ్మెల్యే చంద్రమోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. గిరిజనులకు అన్యాయం జరిగితే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకోమని,వారికి న్యాయం చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే చంద్రమోహన్ రెడ్డి చెప్పారు. మా ప్రభుత్వ హయాంలో ప్రతి గిరిజన కుటుంబానికి సంక్షేమ పథకాల లబ్ధి జరిగేలా చూస్తాంమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి గిరిజనుడికి ఆధార్‌కార్డు జారీని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని ఎమ్మెల్యే చంద్రమోహన్ రెడ్డి చెప్పారు. గతంలో నేను ఎన్నికల్లో ఓడిపోయానే కానీ, ప్రజా పోరాటాలు, ఉద్యమాల్లో మాత్రం ఓడిపోలేదని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ఏపీ జెన్ కో, రిలయన్స్, కృష్ణపట్నం పోర్టు నిర్వాసిత రైతుల పక్షాన పోరాడి పరిహారం పెంపులో విజయం సాధించమని ఎమ్మెల్యే చంద్రమోహన్ రెడ్డి చెప్పారు. హైటెన్షన్ టవర్ల పరిహారం పెంపు విషయంలో దేశానికే దిక్సూచిగా నిలిచామని ఎమ్మెల్యే చెప్పారు. ఇక్కడ మా పోరాటంతో ఒక్కో టవర్ కు రూ.3.50 లక్షల చొప్పున మంజూరైన పరిహారం ఆ తర్వాత పవర్ గ్రిడ్ కార్పొరేషన్ దేశమంతా అమలు చేయాల్సివచ్చిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కరువై అవినీతి ఎక్కువైపోయింద ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క ఇరిగేషన్ శాఖ పరిధిలోనే పనులు చేయకుండానే రూ.200 కోట్ల మేర దోపిడీ చేశారని కుటుంబ ఎమ్మెల్యే చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. ఆ అక్రమాలు, దోపిడీని సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి విజిలెన్స్ ఎంక్వయిరీ వేయించడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో వ్యవస్థలను కుప్పకూల్చారు. సమూల మార్పులు తేవడమే లక్ష్యంగా మేం పనిచేస్తున్నామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చెప్పారు.

# ఈనాటి మన స్నేహ బంధం సామాజిక బంధానికి నాంది



▶▶ శ్రీ సాయి కరస్పాండెంట్ అయ్యల రెడ్డి

**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఈనాటి మన స్నేహ బంధం సామాజిక బంధానికి నాంది అని శ్రీ సాయి విద్యాసంస్థల కరస్పాండెంట్ అయ్యల రెడ్డి తెలిపారు. ఆదివారం జలదంకిలోని శ్రీసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో స్నేహ బంధ వేడుకలు శ్రీ సాయి కరస్పాండెంట్ అయ్యలరెడ్డి సారథ్యంలో, స్కూల్ అధ్యాపక పర్యవేక్షణలో నిర్వహించారు. స్నేహ బంధం గురించి పిల్లలకు వివరించి వారిచే ఒకరి కొకరు బంధా రక్షాన్ని కట్టించారు. నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మన ఇద్దరమూ అందరకూ రక్ష అనే నినాదాన్ని పిల్లలచే పలికించినారు. ఈ సందర్భంగా అయ్యలరెడ్డి మాట్లాడుతూ.. అమ్మానాన్నలు, సోదరులను దేవుడే నిర్ణయించి మనకు వరంగా ప్రసాదిస్తాడు కానీ స్నేహితులను మాత్రం ఎంపికచేసుకునే అవకాశం మనకే ఇచ్చాడని తెలిపారు. అమ్మఅనే పదం తర్వాత అంతటి ఆత్మీయతను ధ్వనింపజేసే మాట స్నేహం అని స్నేహం ఆ దేవుడిచ్చిన గొప్ప వరమని మంచి స్నేహితుడిని సంపాదించుకుని భద్రంగా కాపాడుకుంటే వారు జీవితాంతం సంతోషంగా ఉంటారన్నారు. గురువులా బోధించి, తప్పు చేసినప్పుడు మందిలించే వ్యక్తి నిజమైన స్నేహితుడని సృష్టిలో తీయన్కెనది కలకాలం నిలిచిపోయేది స్నేహం అని గుర్తు చేశారు. అను బంధాలకు ఆత్మీయతకు చిరునామా అనుభూతుల నెలవై అనుభవాల కొలువై వర్ణించడానికి వీలులేని అందమైనది అపురూపమైనది చెలిమన్నారు. పల్లె పట్టణం తేడా లేకుండా, వృత్తి ఏదైనా ప్రవృత్తి అంతరంగంలో అరమరికలు లేకుండా మనషులు వేరైనా మనసులో ఒకటిగా పెనవేసుకునేది చెలిమిఅని స్నేహానికి కులం, మతం అనే తారతమ్యం లేదన్నారు. స్నేహం పవిత్రమైందని నిజమైన స్నేహానికి మించిన ఆస్తులు లేవన్నారు. కన్నవారితో, కట్టుకున్న వారితో, తోబుట్టువులతో చెప్పుకోలేని ఎన్నో విషయాలను మిత్రులకు చెప్పుకోవడమంటే స్నేహం ఎంత గొప్పదో అర్థమవుతుందని తెలిపారు.

# ఫ్రెండ్స్ ఫర్ ఎవర్ ఆధ్వర్యంలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు



**నెల్లూరు (కల్చరల్), మేజర్‌న్యూస్ :** ఫ్రెండ్స్ ఫరెవర్ సభ్యుల ఆధ్వర్యంలో గత ఎనిమిది సంవత్సరాలుగా వింజమూరు నందు చదుకున్న విద్యార్థులు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా స్నేహితుల దినోత్సవం రోజు కలుసుకున్నట్లే ఈ సంవత్సరం కూడా కలుసుకుకొని కేక్ కట్ చేసుకొని స్నేహితుల దినోత్సవ వేడుకలు జరుపుకొని ఒకరి కొకరు యోగక్షేమాలు తెలుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ బృందంలో సభ్యుడు అయిన నెల్లూరు జిల్లా ఐటీడీపీ పార్లమెంటరీ అధ్యక్షుడు అయిన షేక్ రసూల్‌ని ఈ బృందం అధ్యక్షుడు తిప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి, సెక్రటరీ తిప్పిరెడ్డీ కొండారెడ్డి, ట్రెజరర్ భీమిరెడ్డి రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇంకా భవిష్యత్తులో మంచి పదవిని అలంకరించి రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. రాబోవు సంవత్సరం స్నేహితుల దినోత్సవాన్ని మరింత ఘనంగా జరుపుకోవాలని, ఇంకా రాబోవు రోజుల్లో సేవా కార్యక్రమాలు విధంగా చేయాలో ఒకప్రణాళికను రచించుకున్నారు.

# బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడుగా పరుసు మధు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలం ఎల్ఆర్ అగ్రహారం గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు పరుసు మధుని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి నియమించడం జరిగింది. గత 13 సంవత్సరాలుగా పరుసు మధు పార్టీకి అందించిన సేవలను గుర్తించి ఈ బాధ్యతని అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా పరుసు మధు మాట్లాడుతూ.. జిల్లాలో ఎస్సీ మోర్చాని బలోపేతం చేయడానికి అందరి సహకారంతో కృషి చేస్తానని తెలిపారు. ఈ బాధ్యత రావడానికి సహకరించిన ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్, జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు కు ధన్యవాదాలు తెలిపారు.

## భూమి హక్కు పొందుటకు బహిరంగ వేలం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహ కొండలో వెలసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం నకు పూర్తి హక్కు అనుభవము కలిగిన రేబాల గ్రామం లోని సర్వే నెం 21/2లో య 1.55 సెంట్లు ,మూలుమూడి గ్రామంలోని సర్వే నెం 753లో 1.00 సెంట్లు ,755 లో య 1.50 సెంట్లు భూమిని 3 సంవత్సరాల కాలపరిమితికి సాగుబడి హక్కు పొందుటకు బహిరంగ వేలం సదరు దేవస్థానం వద్ద ఆగస్టులి 7 వ తేదీ బుధవారం ఉదయం 11.00 గంటలకు మరియు నారికెళ్ళపల్లి గ్రామం లో సర్వే నెం 25 లో య 3.00 సెంట్లు భూమిని 3 సంవత్సరముల కాలపరిమితికి సాగుబడి హక్కు పొందుటకు బహిరంగ వేలం నారికెళ్ళపల్లి గ్రామం శ్రీరామ మందిరం వద్ద ఆగస్ట 8వ తేదీ గురువారం ఉదయం 11.00 గంటలకు దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో జరుగును అని ఆలయ కార్యనిర్వహణాధికారి వి గిరికృష్ణ తెలియజేశారు.

## ఆక్రమణలపై పోలీసుల కన్నెర్ర



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని పంచాయతీ బస్టాండ్‌లో దుకాణాదారులు ఆక్రమణలపై ఆదివారం పోలీసులు కన్నెర్ర చేశారు. స్థానిక సిఐ రాంబాబు, ఎస్ఐ రామకృష్ణ సిబ్బంది తో కలిసి ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా పంచాయతీ బస్టాండ్ ను పరిశీలించారు. పూల దుకాణాదారులు హద్దుకు మించి ముందుకు వచ్చి తమ వ్యాపారా కార్యకలాపాలు చేస్తుండడంతో బస్టాండ్‌లో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతూ వుండేది. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం పొదలకూరు పోలీసులు పూల దుకాణాదారులకు పలు సూచనలు జారీ చేశారు.

# 8న జాబ్ మేళా

**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** ఈనెల 8వ తేదీన జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా అధికారి వినయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 8వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు జిల్లా ఉపాధి కార్యాలయం నందు క్రెడిట్ యాక్సిస్ గ్రామీణ బ్యాంకు, శ్రీరామ్ ఫైనాన్స్ ప్రతినిధులు నిర్వహిస్తున్నారని. ఏదైనా డిగ్రీ,చదివి 18-30 సంవత్సరాలలోపు వయసు ఉన్న వారు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చునని, దీనికి అర్హులని, ఆసక్తి కలిగి తగిన విద్యార్హతతో కలిగిన వారు సర్టిఫికెట్లతో ఈ జాబ్ మేళాకు హాజరుకావాలని ఆయన తెలిపారు.